

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5



మంచిర్యాల
జిల్లా వార్తలు
ఆదివారం 5 అక్టోబరు 2025



టికెట్లు దక్కేదెవరికో?

- ఒక్కో స్థానానికి ముగ్గురు అభ్యర్థుల ఎంపిక
- గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ పెద్దపీట
- అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యేలదే తుది నిర్ణయం
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి ద్వారా ప్రభుత్వానికి జాబితా



మంచిర్యాల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపికలో అధికార పార్టీ ఆచితూచి అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కావడంతో గెలుపు అవకాశాలు కాంగ్రెస్‌కే ఉన్నప్పటికీ ఎక్కడా కూడా అవకాశం వదులు కోకూడదనే పట్టుదలతో అధిష్ఠానం ఉంది. ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని ఆదేశాలు జారీ కావడంతో అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యేల భుజస్కంధాలపై పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసి సంవత్సరం దాటినందున ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న అభిప్రాయాలను అధిష్ఠానం ఇప్పటికే సేకరించింది. ఆ నివేదిక ప్రకారం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలనే సూచనలు జారీ చేసింది. ఒక్కో స్థానానికి కనీసం ముగ్గురు బలమైన, ప్రజాధారణ కలిగిన అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కిరాగా ఎమ్మె ల్యేలు అందజేసే తుది జాబితా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ద్వారా ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వానికి అందనుంది.

తుది నిర్ణయం అధిష్టానానిదే...

ప్రతి స్థానానికి ముగ్గురు చొప్పున తయారు చేసిన అభ్యర్థుల జాబితా జిల్లాల నుంచి రాగానే అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ముగ్గురు ప్రతిపాదిత అభ్యర్థుల నుంచి ఒకరిని ఎంపిక చేసి, తిరిగి జిల్లాలకు పంపనున్నారు. అధిష్ఠానం సూచించిన అభ్యర్థికి పార్టీ టికెట్‌ను అందజేయను న్నారు. తద్వారా వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుచు కోవడం కోసం ఒక నిర్దిష్టమైన ప్రణాళికను అమలు చేస్తున్నారు. తద్వారా ప్రతిపక్ష పార్టీలకు స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యేల చుట్టు ప్రదక్షిణలు...

మొదటి విడుతలో జరుగబోయే జడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలకు సంబంధించి టికెట్ల కోసం ఆశావహులు ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలించి, గతంలో పోటీచేసి విజయం సాధించినవారు మరోసారి అవకాశం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేయగా, బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుండటంతో కొత్తవారు కూడా పోటీ చేయాలనే కుతూహలంతో ఉన్నారు. ఇదిలా ఉండగా మండల, జిల్లా పరిషత్ ఎన్నిల నోటిఫికేషన్ ఈ నెల 9న విడుదల కానుంది. అదే రోజు నుంచి నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభం కానుండగా, 11వ తేదీతో ముగుస్తుంది. నోటి ఫికేషన్ విడుదలైన తరువాత కేవలం మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో అప్పటిలోగా అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయడమేగాకుండా, నామినేషన్లు కూడా దాఖలు చేయాల్సి ఉంది. నామినేషన్ దాఖలు గడువు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం సైతం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది.

జడ్పీ పీఠం దక్కేదెవరికో..?

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి విడుతలో జడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలు నిర్వహించను న్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పీఠం రిజర్వేషన్‌లో భాగంగా బీసీ మహిళకు కేటాయించారు. జిల్లాలో 16 మండలాలు ఉండగా.. (తరువాయి 7లో)

పేద విద్యార్థినికి విద్యాలక్ష్మి పథకం ద్వారా రుణ సహాయం

కోటపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన పేద విద్యార్థిని గడ్డం మధుమితకు విద్యాలక్ష్మీ పథకం ద్వారా శనివారం కోటపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజేష్ రుణ సహాయం అందించారు. ఈ విద్యార్థిని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి హైద్రాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో సీటు పొందింది. అయితే మూడేళ్ల ఈ కోర్సుకు ఏటా రూ. 2.50 లక్షల చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంది. కానీ చేతిలో చిల్లిగవ్వ లేకపో వడం తో సదరు విద్యార్థిని ఆవేదన వ్యక్త పర్చడంతో పాటు సహాయం కోసం అర్థించగా విషయం తెలుసుకున్న బ్యాంకు మేనేజర్ రాజేష్ కేంద్ర ప్రభుత్వ విద్యాలక్ష్మీ పథకం ద్వారా రూ. 4 లక్షల విద్యా రుణాన్ని మంజూరు చేశారు. మొదటి విడతగా రూ. 76,900లను విడుదల చేసి విద్యార్థినికి అందించారు. ఉత్తమ విద్యార్థులకు బ్యాంకు ప్రోత్సాహం ఉంటుందని, తెలంగాణ గ్రామీణ బ్యాంకు విద్యా రుణపథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ రాజేష్ కోరారు.

ఆదివాసి గూడాల్లో గుస్సాడి సంబరాలు

ప్రారంభమైన దండారీ ఉత్సవాలు

పద్మల్‌పురి కాకో ఆలయంలో ఏర్పాట్లు

పౌర్ణమితోఉత్సవాలు షురూ..

అమావాస్యతో ముగింపు -7లో

పెండింగ్ బిల్లులు చెల్లించండి

ఎంఈవోకు నిర్వాహకుల వినతి



ఎంఈవో రాజుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నిర్వాహకులు

దండేపల్లి అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బిల్లులను చెల్లించాలని నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి కోరారు. శనివారం దండేపల్లిలో మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో మంత్రి రాజుకు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం మధ్యాహ్నం వంట చేసి పెడుతున్నామన్నారు. ఆరు నెలల నుంచి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినా తమకు బిల్లులు రావడం లేదన్నారు. దీంతో శనివారం నుంచి ప్రభుత్వ ఉన్న త పాఠశాలలోని మధ్యాహ్న భోజనం వండకుండా విధులను బహిష్కరిస్తు న్నామన్నారు. తమకు ఆరు నెలల పెండింగ్ బిల్లులు వచ్చే వరకు పాఠశా లలో వంట చేయకుండా బంద్ పాటిస్తున్నామన్నారు. ఇప్పటికైన ప్రభు త్వం, అధికారులు స్పందించి తామకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చె ల్లించే విధంగా చూడాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మల్లేశ్వరీ, రమాదేవి, రాజేశ్వరీ, లక్ష్మీ, శంకరవ్వ, జమున, పుష్పలత, మదనమ్మ,పుష్పల, అంజిబాయి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌తో మైత్రి



మాట్లాడుతున్నసీపీఐ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్ మైత్రితో కలిసి ఎన్నికల్లో కలిసి పనిచేయాలని తీర్మా నించినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు కలవేన వంకర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌తో మైత్రి చేయనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతం కృషి చేయాలన్నారు. అనంతరం సీపీఐ జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికైన కలవేన శంకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, వెంకటస్వామి, దాసు, చంద్రశేఖర్, పూర్ణిమ, లింగయ్య, సుదర్శన్, నగేష్, కలీందర్‌ఖాన్, మల్లేష్, రవి, లక్ష్మీనారాయణ, నర్సయ్య, సమ్మయ్య, రామౌళి, పోచన్న పాల్గొన్నారు.

ఖాదీని ఆదరిద్దాం

మందమర్రిటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఖాదీ దుస్తులను ఆదరిద్దామని ఎస్‌పోటూ జీఎం విజయ్‌ప్రసాద్‌పేర్కొన్నారు. శనివారం మందమర్రి సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ఖాదీ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వారం రోజుల పాటు ఈ ఖాది మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. 30 శాతం తగ్గింపుతో ఖాది దుస్తులు విక్రయిస్తారన్నారు. ఖాదీ వస్త్రాలు, టవల్స్, చెద్దర్లు, లుంగీలు, కార్పెట్స్, టస్సర్, పాలిస్టర్ ఖాదీ తదితర వాటిని విక్రయించడం జరుగుతుందన్నారు. ఖాదీ వస్త్రాలు అందరు కొనుగోలు చేసి వేలాది నిరుపేద చేతివృత్తి కుటుంబాలకు పని కల్పించడానికి సహకరించాలని కోరారు. అనంతరం ఆయన ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో పీఎం శ్యాంసుందర్, ఏఐటీయూసీ నాయకులు బానయ్య, చంద్రమౌళి, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ మేనేజర్ సంపత్, సంపత్, సురేందర్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

కొమ్మెర సతీష్‌కు సన్మానం

చెన్నూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు పట్టణంలోని విశ్వకర్మ కాలనీకి చెందిన కొమ్మెర సతీష్ ఇటీవల భారత ప్రభుత్వం యూపీఎస్సీ ప్రకటించిన ఐఈఎస్/ఐఎస్ఎస్ 2025లో ఎంపికైన సందర్భంగా అతని స్వగృహంలో శనివారం అర్చన రామ్ లాల్ గిల్డా దంపతులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. అతని తల్లిదండ్రులను కూడా సన్మానించారు. ప్రతిష్టాత్మకమైన ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌లో ప్రతిభ కనబర్చి చెన్నూరుకు పేరు ప్రఖ్యాతలు తేవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ కౌన్సిలర్లు జోడు శంకర్, రేవెల్లి మహేష్, జగన్నాధుల శ్రీను, వేముల మహేందర్, మేడ సురేష్‌రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, పులి కిశోర్, శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చెన్నూర్ వరకు సాగునీరు అందించాలి

కడెం పునర్నిర్మాణ ఉద్యమ వ్యవస్థాకుడు గాదె శ్రీనివాస్



మాట్లాడుతున్న కడెం పునర్నిర్మాణ ఉద్యమ వ్యవస్థాకుడు గాదె శ్రీనివాస్

దండేపల్లి అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కడెం ప్రాజెక్టు నుంచి చెన్నూర్ వరకు ఆయకట్టు ద్వారా పంటలకు సాగునీరు అందించాలని కడెం పునర్నిర్మాణ ఉద్యమ వ్యవస్థాకుడు గాదె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్‌లో రైతులతో కలిసి కడెంప్రాజెక్టు ఆధునికీకరణ ఉద్యమానికి శనివారం శ్రీకారం చేపట్టారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తలపున గోదావరి పారుతున్న ఈప్రాంత రైతాంగానికి సాగునీరు అందని పరిస్థితి ఉందన్నారు. కడెం ప్రాజెక్టు పునర్నిర్మాణం చేపట్టి చెన్నూర్ వరకు సాగునీరు అందించాలన్నారు. 1963లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన వాగ్దానం మేరకు కాలువ నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి.

దీంతో 1987లో అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు ఎన్‌టీఆర్ హాజీపూర్ మండలం పెద్దంపేట వద్ద మందాకి కాలువకు శంకుస్థాపన చేశారని, అది ఇప్పటి వరకు పూర్తి కాలేదన్నారు. కడెం నుంచి చెన్నూర్ వరకు సాగునీరు అందించాలంటే మొదటగా కడెం ప్రాజెక్టను ఆధునికీకరణ చేపట్టాలన్నారు. కడెం ప్రాజెక్టు నుంచి హాజీపూర్ మండలం వరకు సాగునీరు అందించడం గగనంగా మారిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం కడెం ప్రాజెక్టు ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి చెపట్టాలన్నారు. అప్పటి ప్రధాని, సీఎం హామీలను అమలు చేయాలని కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోనేందుకు ప్రత్యేక దృష్టి సారించి కడెం జలా

రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి

బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగ్యం సూర్యరావు



మాట్లాడుతున్న బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగ్యం సూర్యరావు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగ్యం సూర్యరావు, బీజేపీ నాయకురాలు సంధ్యారాణి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలోని సుచిత్ర ఇన్‌పంక్షన్ హాలులో జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటితంతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరినీ కలుపు కునిపోయే అలాయ్ బలాయ్ కార్యక్రమం ప్రత్యేకమైనదని తెలిపారు. అగ్రవర్ణ విభజనతత్వాన్ని వ్యతిరేకించిన పూలే ఆశయ స్పూర్తితో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కలిసి కట్టుగా నడుం బిగించాలని పేర్కొన్నారు. సంఘాలుగా వేరైనా నినాదం ఒక్కటిగా సాగి బీసీల అభ్యున్నతికి పాటు పడాలన్నారు. సంఘ టితమే బీసీలకు శ్రీరామరక్ష అని తెలిపారు. అనంతరం బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాస్, గాజుల ముకేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ పెత్తందారి పోకడలను కూకటి వేళ్లతో పెకలించి బీసీ లంతా ఐక్యతతో ఉండాలన్నారు. అనంతరం హాజరైన నాయకులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీని వాసులు, బేర సత్యనారాయణ, రాజ్‌కిరణ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరపు జగన్, నాయకులు అరుణ్ కుమార్, దబ్బెట తిరుపతి, తుల మధుసూదన్ రావు, కర్రె లచ్చన్న, శ్రీధర్, మహేష్‌వర్మ పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగుల కోసం తల వెంట్రుకల దానం

మంచిర్యాల క్రైం, అక్టోబరు 4(ఆంధ్ర జ్యోతి) : క్యాన్సర్ పేషెంట్ల కోసం మంచిర్యాల పట్టణం రెడ్డి కాలనీకి చెందిన బిరుదుల దేవరాజు హైదరాబాద్‌లోని స్వచ్ఛంద సంస్థకు తల వెంట్రుకలు దానం చేశారు. హైదరాబాద్ చందానగర్‌లోని హెయిర్ డొనేషన్ ఫర్ క్యాన్సర్ పేషెం ట్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ శివకుమార్ యాదవ్ కొంత కాలంగా క్యాన్సర్ రోగుల కోసం తయారు చేస్తున్న విగ్‌లకు పేషెంట్లకు అందిస్తున్నాడు. అందులో భాగంగా దేవరాజు తాను 18 నెలల నుంచి ఇష్టంగా పెంచుకున్న అందమైన కురులను క్యాన్సర్ పేషెంట్లకు దానంగా ఇవ్వడాన్ని పలువురు అభినందించారు.

కాకా ఆశయాలను కొనసాగించాలి




ప్రణబ్‌ముఖర్జీ, రాహుల్‌గాంధీతో కాకా వెంకటస్వామి (ఫైల్)

- కంపెనీని కాపాడిన నేత
- సింగరేణిలో పెన్షన్ మంజూరు చేయించిన నాయకుడు
- నేడు గడ్డం వెంకటస్వామి జయంతి

మందమర్రిటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థకు దివంగత నేత కాకకు విడదీయలేని అనుబంధం ఉంది. కేంద్ర మంత్రిగా కాకాను కార్మిక వర్గం కార్మిక బంధువు అని కూడా పిలుస్తుంటారు. ఆయన కేంద్ర మంత్రిగా పని చేస్తున్న కాలంలో అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. 1994-96 ప్రాంతంలో సింగరేణి సంస్థ డీఐఎఫ్ఆర్‌లోకి వెళ్లినప్పుడు ఈ సంస్థకు కాపాడేందుకు ఆయన ఎనలేని కృషి చేశారు. నష్టాల ఊబిలో ఉన్న కంపెనీని కాపాడేందుకు కార్మిక జీవితాలు రోడ్డున పడ కుండా ఆయన ప్రణాళికా బద్ధంగా పని చేశారు. అప్పటి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి సంస్థకు దాదాపు 500 కోట్లకుపైగా ప్రత్యేక మానిటోరియం ఇప్పించి లక్ష మందికిపైగా ఉన్న సింగరేణి ఉద్యోగ భద్రత కల్పించారు. అంతే గాకుండా చెన్నూర్ నియోజకవర్గంలోని జైపూర్‌లో పవర్‌ప్లాంటు ఏర్పాటు చేయాలని అప్పటి ప్రధాని దివంగత నేత మన్మోహన్ సింగ్‌పై ఒత్తిడి తెచ్చారు. కాకా కృషితోనే ప్రస్తుతం పవర్ ప్లాంటు ఏర్పడి ఈ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేయడంతో ఇతర రాష్ట్రాలకు విక్రయించే స్థాయికి ఎదిగింది.

పెద్దపల్లి ఎంపీగా 7సార్లు విజయం సాధించిన ఆయన పార్లమెంటు పరిధిలో సింగరేణి ఉద్యోగుల అధిక శాతం ఉన్నందున వీరి సంక్షేమానికి ఆయన పెద్ద పీట వేశారు. సింగరేణి కార్మికుల కుటుంబాలకు పెన్షన్ పథకం ఉండాలని పట్టుబట్టి పెన్షన్ మంజూరు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఒక వైపు ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ తాను ఈ స్థాయికి ఎదగడానికి కారకులైన కోల్‌బెల్ట్ ప్రాంత వాసులే అని గట్టిగా విశ్వసించేవారు. ఆయన హైదరా బాద్‌లో కూడ ఫుట్‌పాత్‌పై జీవనం సాగి స్తున్న వారి కోసం నివాసాలు ఉండాలని పోరాడి దాదాపు 70వేల మందికిపైగా నివాసాలు ఏర్పాటు చేయించి వారి గుండెల్లో గుడిసెల వెంకటస్వామిగా కూడ గూడుకట్టుకున్నాడంటే ఆయనకు ప్రజలపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. దివంగత ఇందిరాగాంధీ నుంచి మొదలు కొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటు పీవీ నర్సింగరావు, మన్‌మోహన్‌సింగ్, ప్రణబ్‌ముఖర్జీతో కూడ మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నా రు. ఆయన మనువడు వంశీక్రిష్ణ ప్రస్తుతం పెద్దపల్లి ఎంపీ గా కొనసాగుతుండగా ఆయన మొదటి కుమారుడు జి. వినోద్ సింగరేణి ప్రాంతం విస్తరించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గా, రెండో కొడుకు జి వివేక్ చెన్నూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రసుతం రాష్ట్ర కార్మిక మంత్రిగా కొనసాగుతున్నారు.

ఆదివారం కాకా జయంతిని కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించేందుకు ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు హాజరుకానున్నారు.

సహాయక కేంద్రం ఏర్పాటు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రెండో సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్‌ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్‌ల పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్ కేంద్రాలు, ఇతర సమాచారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 08736- 250501ను ఏర్పాటు చేశామన్నారు. దీన్ని వినియోగించుకోవాలన్నారు.

నేడు నస్పూర్‌లో ఆధ్యాత్మిక గ్రంథావిష్కరణ

నస్పూర్, అక్టోంబరు 4 (ఆంధ్రజ్యోతి): అఖిల ప్రపంచ స్తుతి ధ్యాన నిలయం మను జ్యోతి ఆశ్రమం ఆధ్వర్యంలో నస్పూర్ కాలనీలోని గోదావరి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం అమృత మంజరి-అంకురం 2, తన ప్రేమ గల చేతుల నైపుణ్యం ఆధ్యాత్మిక గ్రంథావిష్కరణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మనుజ్యోతి ప్రతినిధులు ఉదయ్ కిరణ్, వివేకనంద్‌లతో కలిసి నిర్వాహకులు తిరుపతి, రవికుమార్ శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఒకే దేవుడు-ఒకే దేశం సత్యంను ప్రతి ఒక్కరూ విశ్వ సించాలన్నారు. మతం, మార్చుకోనుట కాదు, మనస్సు మార్చు కోవడమే ముఖ్యమన్నారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి భగవద్గీత అంతరార్థ ప్రబోధిక్, ఆధ్యాత్మిక జీవన విధాన అనుభవవేత్త ఆవుల ముత్తయ్య సభాధ్యక్షులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నిర్వహక కమిటీ సభ్యులు కలవేన సమ్మయ్య, మల్యాల రాములు, హరినాథ్ క్రిష్ణ, రమేష్, రాజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనుజ్యోతి ప్రతినిధులు, నిర్వహకులు

భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం

రెబ్బెన, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆది, సోమవారాల్లో నిర్వహించే తెలంగాణ శ్రామిక మహిళా ఐదో రాష్ట్ర కన్వెన్షన్‌లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం అన్నారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కన్వెన్షన్‌కు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి శ్రామిక మహిళా ఉద్యమ నాయకులు ప్రతినిధులుగా హాజరు కానున్నారని తెలిపారు. సమావేశంలో శివ, గజానంద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కుమార్

సిర్పూర్(టి), అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో పులి సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కుమార్ అన్నారు. చీలపల్లి, రావన్‌పల్లి, మెట్‌పల్లి, లింబుగూడ తదితర గ్రామాల్లో శనివారం పులి సంచారంపై ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వన్యప్రాణులకు హాని కలిగించోద్దని అన్నారు. చీలపల్లి ఏరియా పులి సంచరిస్తుందని, పులి అడుగులను గుర్తించామని చెప్పారు. రైతులు వ్యవసాయ పనులకు గుంపులుగా వెళ్లాలన్నారు. సాయంత్రం లోగా ఇళ్లకు చేరుకోవాలన్నారు. గ్రామాల్లో వన్య ప్రాణులు సంచ రిస్తే అటవీ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో మోహన్‌రావు, ఎఫ్‌బీఓ అరుణ్‌రెడ్డి, పాతీమా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వేడి



పట్టునిలుపుకునేందుకు నేతల యత్నం

జిల్లాలో పార్టీ బలపరిచే అభ్యర్థుల గెలుపునకు వ్యూహాలు

కాగజ్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అడుగులు వేస్తుండగా ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో మెజార్టీ స్థానాలు గెలుపొందేందుకు ఆయా పార్టీల ప్రధాన నాయకకులు వ్యూహాలు రచిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్, సిర్పూరులో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చింది. ఏడాదిన్నర తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుండడంతో తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోతోంది. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ పూర్వవైభవం కోసం అడుగులు వేస్తోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ తెచ్చేందుకు కూడా శతవిధాల ప్రయత్నాలు చేస్తోం ది. స్థానిక ఎన్నికల్లో బీజేపీ కూడా తమ బలాన్ని చూపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ప్రధాన పార్టీలకు..

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు స్థానిక సంస్థల ఎన్నికలు అగ్నిపరీక్షలాగా మారాయి. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తుండడంతో సిర్పూరు రాజకీయం ఒక్కసారిగా మారింది. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీని వీడి ఇటీవల హైదరాబాద్‌లో మాజీమంత్రి కేటీఆర్, హరీ‌ష్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఇప్పటి వరకు సిర్పూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పా ర్టీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చూస్తున్నారు. ఇద్దరి మధ్య సఖ్యత ఉండి అభ్యర్థుల ఎంపిక ఏకగ్రీవంగా ఉంటుందా అన్న విషయంపై చర్చ కొనసాగుతోంది. ఇక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బాధ్యతను ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ పర్యవేక్షిస్తున్నారు.

ఇప్పటికే సిర్పూరు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో కూడా తమకు అనుకూలంగా ఉన్న వారిని, గెలుపు గుర్రాలను బరిలో దించేందుకు కూడా పక్కాగా ప్రణాళిక వేసి ఆచితూచి అడుగులు వేస్తున్నారు. పార్టీలో పక్కాగా గెలిచే వారిపై సర్వేలు కూడా చేస్తున్నారు. సిర్పూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే హరీష్‌బాబు స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలపరిచే అభ్యర్థులు గెలిపించుకు నేందుకు పావులు కదుపుతున్నారు. ఆసిఫాబాద్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బీఆర్ ఎస్ పార్టీకి చెందిన వారే కావడంతో స్థానిక సంస్థల్లో బలమైన అభ్యర్థులను పోటీలో నిలిపేందుకు యత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు ఆధ్వర్యంలో గుర్తించే అవకా శాలు ఉన్నాయని చెబుతున్నారు. ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు దండుకోవాలనే వ్యూహంతో వెళ్లనున్నది. బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ లబ్ధి పొందాలని వ్యూహ రచన చేస్తున్నాయి.

దాడి ఘటనలో ఏడుగురిపై కేసు నమోదు



మాట్లాడుతున్న ఎస్సై గంగారాం

కాసిపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండాపూర్ యాప వద్ద శుక్రవారం జరిగిన దాడి ఘటనలో ఏడుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు దేవాపూర్ ఎస్ఐ గంగారాం తెలిపారు. శనివారం దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. దేవాపూర్‌కు చెందిన బోర్లకుంట ప్రణయ్, జంగు అనే ఇద్దరు వ్యక్తులు డబ్బుల విషయంలో గొడవ పడుతుండగా దేవాపూర్ అచ్యుతరావుగూడెంకు చెందిన గోడం రాంచందర్ గొడవలు వద్దని ఇద్దర్ని వారించేందుకు ప్రయత్నించాడు. కానీ బోర్లకుంట ప్రణయ్‌తో పాటు రాంటెంకి చంద్రయ్య, చునార్కర్ రాజేష్, కోమటిచేను గ్రామానికి చెందిన జాడి కిరణ్, దుర్గం శేఖర్, బోర్లకుంట ప్రవీణ్, జాడి సాగర్‌లు గోడం రాంచందర్‌పై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపర్చారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించడంతోపాటు ఒక వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన కేసులో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. గతంలో దేవాపూర్‌కు చెందిన బోర్లకుంట ప్రణయ్‌పై పలు కేసులు ఉండడంతో నేరచరిత కలిగి ఉన్నాడని, దీంతో ప్రణయ్‌పై రౌడీషీట్ కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించినా, పౌర హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించినా కఠిన చర్యలు ఉంటాయన్నారు.

పులి దాడిలో మృతిచెందిన లేగదూడ యజమాని గుర్తింపు

కాసిపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): గత నెల బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని ధర్మారావుపేట సెక్షన్ పెద్ద అరటిపల్లి 314/1 కంపార్టుమెంట్‌లో పులి దాడిలో లేగదూడ మృతిచెందింది. కానీ లేగదూడకు సంబంధించిన యజమానులు ఇన్ని రోజులు ఫిర్యాదు చేయలేదు. శనివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముత్యం శంకర్ పులి దాడిలో మృతిచెందిన లేగదూడ తనదేనని అటవీ అధికారులకు తెలిపాడు. అటవీ అధికారులు గ్రామంలో పంచనామా నిర్వహించి గ్రామ పెద్దల నుంచి ఆనవాళ్లు సేకరించారు. ఆనవాళ్లను బట్టి పులి దాడిలో మృతిచెందిన లేగదూడ శంకర్‌దేనని నిర్ధారించారు. బాధితుడికి అటవీ శాఖ తరుపున తగిన నష్టపరిహారం అందజేయనున్నట్లు ధర్మారావుపేట సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ తెలిపారు.

108లో ప్రసవం

జన్నారం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన లత 108అంబులెన్స్‌లో శనివారం ప్రసవించింది. లత ప్రసవ నొప్పులతో బాధపడుతూ 108 సిబ్బందికి శనివారం ఉదయం సమాచారం ఇవ్వడంతో స్పందించిన ఈఎన్‌టీ జాడి రమేశ్, పైలెట్‌లు మునిందర్‌లు గ్రామానికి చేరుకున్నారు. అంబెలెన్స్‌లోనే ప్రథమ చికిత్స అందజేయడంతో లత ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి



జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ హాల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్

ఆసిఫాబాద్ రూరల్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలను నిబంధనల లోబడి, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో శనివారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలోని స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ గదులను ఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను జిల్లాలో రెండు విడుతలుగా నిర్వహించనున్నామని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు ఉన్నందున కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుం డా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. వారి వెంట జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఆసిఫాబాద్, (ఆంధ్రజ్యోతి): కెరమెరి మండలం జోడేఘాట్‌లో మంగళవారం నిర్వహించనున్న కుమరం భీం వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కగలకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశం మందిరంలో శనివారం కుమరం భీం వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ కుమరం భీం వర్ధంతి వేడుకలకు తాగునీరు, రవాణా భోజన వసతి, విద్యుత్‌సరఫరా, వైద్య శిబిరాలు, పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు వర్ధంతి వేడుకలకు వచ్చే ప్రజల కోసం బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా సురక్షిత నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, వాటర్‌ప్యాకెట్లు అందుబాటులో ఉంచా లని సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బం దీగా చేపట్టాలని ఆదేశించారు. భోజన వసతి కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. రవాణాలు ఇబ్బందులు కలగ కుండా రహదారి మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బందో బస్తు కల్పించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి భీం వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డీపీవో భిక్షపతిగౌడ్, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డీఎంహెచ్ సీతారాం, డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలల వేతనాలు చెల్లించాలి



ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం ఇస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించ కుంటే చాక్‌డౌన్ చేపడుతామని ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల కళాశాలలో పని చేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయులు శనివారం ప్రిన్సిపాల్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం కనీస అర్హతకు తగ్గట్లుగా లేవని చెప్పారు. ఈ తక్కువ వేతనాలు కూడా మూడు నెలలుగా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ గురుకులంలో, బీసీ సంక్షేమంలో, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల్లో వేతనాలు వేర్వేరుగా ఉన్నాయని చెప్పారు. అందరికి ఒకేలా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే చాక్‌డౌన్ నిర్వహిస్తామని తెలిపారు.

కార్యకర్తలు అభ్యర్థులను గెలిపించాలి



మాట్లాడుతున్న మండల ఇన్‌చార్జి సిందం శ్రీనివాస్

సిర్పూర్(టి), అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్(టి) మండలంలోని జడ్పీటీసీ, 8 ఎంపీటీసీ, 16 గ్రామ పంచాయతీలు, 144 వార్డు సభ్యుల స్థానాలు గెలిచేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ సిర్పూర్(టి) మండల స్థానిక ఎన్నికల ఇన్‌చార్జి సిందం శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం మండలాధ్యక్షురాలు లావణ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి తీసుకు వెళ్లాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు గెలిపించి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సత్యనారాయణ, అశోక్, శంకర్, బాలాజీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన కార్మికులకు పరామర్శ

గోదావరిఖని, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో వివిధ ప్రాంతాల్లో జరిగిన గని ప్రమాదాల్లో గాయపడి హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను శనివారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పరామర్శించారు. సింగరేణి మందమర్రి ఏరియాకు చెందిన జే రవీందర్, ఆర్‌జీ-2 ఏరియా ఓసీపీ-3లో షావల్ ఆపరేటర్ ఎ. లక్ష్మీనారాయణ, భూపాలపల్లి ఏరియా కేటీకే 6ఇంక్లైన్‌కు చెందిన గూడెల్లి మొండయ్యలు గని ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిగా, వారిని సీతారామయ్య పరామర్శించారు. సీతారామయ్య వెంట డాక్టర్ బాల కోటయ్య తదితరులు ఉన్నారు.

ఉత్పత్తి లక్ష్య సాధనలో ముందుండాలి



ఉద్యోగులకు బహుమతులు అందజేస్తున్న జీఎం రాధాకృష్ణ

మందమర్రిటౌన్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉత్పత్తి లక్ష్య సాధనలో అధికారులు, ఉద్యోగులు ముందుండాలని మందమర్రి జీఎం రాధాకృష్ణ అన్నారు. ఏరియాలోని కేకే ఓసీపీలో ఉత్పత్తి మెయింటనెన్స్ విభాగంలో ప్రతిభ చాటిన ఉద్యోగులకు శనివారం బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడంతోపాటు అదనపు ఉత్పత్తిని సాధించడం ద్వారానే ఏరియా లాభాల బాటలో నడుస్తుందన్నారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. యంత్రాల ద్వారా అదనపు ఉత్పత్తిని సాధించాలన్నారు. పనిలో నైపుణ్యం ప్రదర్శించే ఉద్యోగులను యాజమాన్యం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉద్యోగులు నిబద్ధతతో పని చేసి సంస్థ మనుగడకు పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు మల్లయ్య, రామరాజు, వెంకట వంశీధర్, రమేష్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేపడుతున్న నాయకులు

శ్రీరాంపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే 7 గనిలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు హాజరై మాట్లాడారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి తాము పాటుపడుతున్నట్లు చెప్పారు. లాభాల వాటా, దీపావళి బోనస్ గతంకంటే అధికంగా ఇప్పించామని అన్నారు. దీనికి తమ యూనియన్ సెక్రటరీ జనరల్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయనకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు కార్మికులు యూనియన్ సభ్యత్వం స్వీకరించారు. యూనియల్ బలోపేతమే ధ్యేయమని తెలిపారు. పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగె స్వామి, తిరుపతిరాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, పేరం రమేష్, అశోక్, వెంకటేశ్వర్లు, అన్ని షిఫ్టుల కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

గోదావరిఖని, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీ యూసీ జాతీయ అధ్యక్షులు జీ సంజీవరెడ్డితో కలసి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బీ జనక్‌ప్రసాద్ శనివారం కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా బొగ్గు గని కార్మికుల సంక్షేమం, జేబీసీసీఐకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చలు జరిగాయి. ఐఎన్‌టీయూసీ దేశంలోనే అతి పెద్ద చరిత్రగల కార్మిక సంఘ మని, జేబీసీసీఐలో ఉన్న అన్ని కమిటీలలో ఐఎన్‌టీయూసీ ప్రతినిధులను చేర్చాలని ప్రతినిధులు కోరారు. దీని వల్ల బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని వారు పేర్కొన్నారు. దీనిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించి, కోల్ ఇండియా ప్రతినిధులతో వెంటనే మాట్లాడి జేబీసీసీఐ లోని అన్ని కమిటీలలో ఐఎన్‌టీయూసీకి ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ సత్యజిత్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్‌డీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకతపై జీఎం సమీక్ష

గోదావరిఖని, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్‌జీ-1 ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సంక్షేమంపై ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్ శనివారం జీఎం కార్యాలయంలో డిపార్ట్‌మెంట్ అధికారులు, ప్రాజెక్టు ఆఫీసర్, ప్రాజెక్టు మేనేజర్, ప్రాజెక్టు ఇంజనీర్స్, అన్ని గనుల ఎజెంట్స్, మేనేజర్స్ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌జీ-1 ఏరియాలో కీలకమైన పనుల పురోగతి ప్రస్తుత స్థితి, చేపట్టబోవు పనుల వివరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ప్రధానంగా ఖర్చు తగ్గింపు చర్యలు, పని విధానంలో మెరుగుదల, ఉత్పత్తి ఉత్పాదకతా పెంచడం, బొగ్గు నాణ్యతలో మెరుగుదల, భద్రతా చర్యలను బలోపేతం చేయడంపై చర్చించారు. బ్యాలెన్స్ బొగ్గు నిల్వలను అధికంగా వెలికితీసేందుకు మూసివేసిన గనులను తిరిగి తెరవడానికి చర్యలు, పర్యావరణ మెరుగుదల, కాలుష్య నియంత్రణ కోసం ప్రయత్నాలు, రక్షణకు మొదటి ప్రాధాన్యత, క్రమశిక్షణ మెరుగుదల చర్యలు, ఉత్పత్తి, భద్రత, నాణ్యత, పని వాతావరణం కోసం వినూత్న ఆలోచనలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం చంద్రశేఖర్, ఎజెంట్లు చిలుక శ్రీనివాస్, ఎల్ రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్, అధికారులు శివ నారాయణ, రాందాస్, వేణు, సాంబశివరావు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై చర్చ

- ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా కొన్నిచోట్ల అయోమయం
- ఆచితూచి అడుగులు వేస్తున్న ఆశావహులు

బెజ్జూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై జోరుగా చర్చ కొనసాగుతోంది. ఓవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైనా పల్లె ల్లో వాతావరణం స్తబ్దుగానే కనిపిస్తోంది. రిజర్వేషన్ల పై పేచీ నడుస్తున్న కారణంగా ఈ నెల 8వ తేదీన హైకోర్టు తీర్పు కీలకంగా మారింది. తీర్పు వచ్చాకనే రంగంలోకి దిగాలని చాలా మంది ఆశావహులు ఎదురుచూస్తున్నారు. అందుకే ఆచితూచి అడుగులేస్తూ పోటీ చేయడానికి ముందుకు రావడం లేదు. ఎలాగూ మరో నాలుగు రోజుల్లో పూర్తి వివరాలు తెలుస్తాయనే కోణంలో ఆలోచిస్తున్నారు. ఇప్పుడే రంగంలోకి దిగితే ఖర్చుల పాలవుతామని ఆ తర్వాత అటు ఇటైతే లబోదిబో అనాల్సి వస్తుందని వెనక్కి తగ్గుతున్నారు. ప్రధాన పార్టీలు సైతం అభ్యర్థుల ఎంపికను వాయిదా వేస్తున్నారు.

జడ్పీ చైర్మెన్‌తో పాటు..

ఇప్పటికే జడ్పీ చైర్మెన్‌తో పాటు ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ప్రకటించారు. కుమరం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్మెన్ పదవిని బీసీ జనరల్‌కు కేటాయించారు. సరైన అభ్యర్థుల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ముఖ్య నేతలు ఆరా తీస్తున్నా ఎక్కడో ఒక మూలన రిజర్వేషన్ల మార్పు అంశంపై తర్జనభర్జన పడు తున్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ అభ్యర్థులపైనా ఇదే నిర్ణయం తీసుకోనున్నారు. ఆశావహులు తమ అభ్యర్థిత్వం కోసం ముఖ్య నేతల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. అందరికీ మరో నాలుగైదు రోజుల్లో అంటూ సమాధానం వస్తున్నది. హైకోర్టు తీర్పు పైనే ఆశావ హుల భవితవ్యం ఆధారపడింది. రిజర్వేషన్ల లెక్క తేల్చినప్పటికీ పోటీ చేసేందుకు మాత్రం ఎవరు ముందడుగు వేయడం లేదు. అంతటా రిజర్వేషన్ల విషయమే హాట్ టాపిక్‌గా మారింది. హోటళ్ల, దాబాలు, బెల్టుషాపులు, గ్రామాల్లోని పలు అడ్డాల వద్ద రిజర్వేషన్ల గురించే మాట్లా డుకుంటు న్నారు. అక్కడక్కడ మాత్రం పూర్తి నమ్మ కంగా ఉన్న వారు విందులు ఇవ్వడం ప్రారంభించారు. బరిలో దిగే నాయకులు పెద్ద మను షులు, కుల సంఘాల ప్రతినిధులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

ప్రజావాణి రద్దు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ ప్రజావాణి నిర్వహించే సమాచారాన్ని పత్రికల ద్వారా తెలియజేస్తామన్నారు. అర్జీదారులు గమనించి సహకరించాలన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

దండేపల్లి అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ గోపగాని రవీందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలోని చదువుకునే విద్యార్థులకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహిస్తారన్నారు. రాష్ట్రస్థాయి కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణలోని పలువురు కవులపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తామన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి రాసిన రెండు వ్యాసాలను జిల్లాస్థాయి పోటీలకు పంపించాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయిలో ప్రత్యక్ష పోటీ కోసం ఎంపికై వచ్చిన 50 వ్యాసాలు నుంచి 5గురిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో గెలిచిన విద్యార్థులకు రూ లక్ష బహుమతి ఇస్తామన్నారు. అక్టోబరు 6 లోగా జిల్లాస్థాయికి ప్రతి పాఠశాల నుంచి రెండు వ్యాసాలు పంపించాలన్నారు. వివరాల కోసం 9440979882లో సంప్రదించాలన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు అందిస్తున్న పోలీసులు

భీమిని, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో శనివారం పోలీసుల అధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. గ్రామంలో వర్షాల కారణంగా ఎటూ పనికి వెళ్ల లేని వృద్ధులకు 5 గురిని గుర్తించి వారికి 15 కిలోల చొప్పున బియ్యం, నెలకు సరిపగా నిత్యావసర వస్తువులను అందించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్, కానిస్టేబుల్లు లక్ష్మణ చారి, దీపికలు పాల్గొన్నారు.

కేసు నమోదు

కరీంనగర్ క్రైం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని కాపువాడలో బీజేపీ నాయకుడు ఆవుదుర్తి శ్రీనివాస్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా, దానిని శుక్రవారం కొందరు వ్యక్తులు చింపి వేశారనే ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ వన్‌టౌన్ ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఫ్లెక్సీ చింపివేసిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


గుడిరేవు ఆలయం వద్ద గిరిజన గుస్సాడీ నృత్యాలు, గోదావరి తీరం వద్ద గిరిజనుల పూజలు (ఫైల్)

ఆదివాసి గూడాల్లో.. గుస్సాడి సంబరాలు

ప్రారంభమైన దండారీ ఉత్సవాలు

పద్మల్‌పురి కాకో ఆలయంలో ఏర్పాట్లు
పౌర్ణమితో ఉత్సవాలకు షురూ..
అమావాస్యతో ముగింపు

దండేపల్లి అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గూడాల్లో గుస్సాడీ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఆదివాసీ దేవాలయంగా పేరొందిన పద్మల్‌పూరీకాకో దేవాలయం తెలంగాణ ప్రాంతంలోని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి నది తీరాన కొలువై ఉంది. ప్రతియేట దసరా నుంచి దీపావళి పండుగ వరకు ఇక్కడ దండారీ గుస్సాడీ వేడుకలు వైభవంగా జరుగుతుంటాయి. ప్రతీ యేటా దసరా తర్వాత పౌర్ణమితో ఉత్సవాలు ప్రారంభమై దీపావళి అమావాస్యతో ముగుస్తాయి.

రాష్ట్ర నలుమూల నుంచి ఆదివాసీలు కుటుంబసమేతంగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఆదివాసీలు అంటేనే సంస్కృతి, సాంప్రదాయాలకు మారు పేరు. కొత్తగా పెళ్లైన జంటలను ఆలయంలో అమ్మ వారి ముందు భేటింగ్ (కొత్త కోడళ్ల పరిచయం) కార్యక్రమం నిర్వహిస్తారు. ఆదివాసీలు వారి సాంప్రదాయాలతో వచ్చి గంగమ్మతల్లికి, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉండే దేవతలకు పూజలు చేస్తారు. ఆది వాసీలు సంస్కృతి అంటే వారి దుస్తులు, వేశధారణ, నృత్యాలు మనకు గుర్తుకు వస్తాయి. కానీ వారి జీవన విధానంలోకి తొంగిచూస్తే గోదావరితో వారికున్న అనుబంధం కనిపిస్తుంది. అందుకే గోదావరి పరివాహక ప్రాంతం అంతా ఆదివాసీల పుట్టిల్లు అయింది.

తెలంగాణలో ప్రసిద్ధి..

గుడిరేవు సమీపంలో గోదావరి తీరంలో ఉన్న పద్మాల్‌పురి కాకో దేవాలయం తెలంగాణలోనే ఆదివాసీల ఏకైక దేవాలయంగా ప్రసిద్ధి. ఇది చాలా పురాతన దేవాలయం. గుడిరేవు గ్రామానికి కిలో మీటర్ దూరంలో గోదావరి తీరంలో ఉంది. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ తెగలు గోండు, ప్రదాన్, కోలాం, తోటి ఇక్కడ పూజలు గోదావరిలో స్నానాలు చేస్తుంటారు. ఉమ్మడి జిల్లాలో ఊట్నూర్, నార్నూర్, జైనూర్, గుడిహత్నూర్, ఇచ్చోడ, భోథ్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, తిర్యాణి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాల నుంచి ఆదివాసీలు ఇక్కడికి వచ్చి పూజలు చేస్తుంటారు. వందలాది మంది ఆదివాసీలు ఎడ్లబండ్లు, ప్రత్యేక వాహనాలు తీసుకొని ఇక్కడికి వస్తుంటారు.

గోదావరిలో స్నానాలు ఆచరించి తీరంలోని పద్మాల్‌పురి ఆలయంలో సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు ఆచరిస్తారు. రెండు రోజుల పాటు ఇక్కడే ఉండి పూజలు చేస్తారు. పురుషలు నెత్తిమీద నెమలి పింఛన్‌లు ధరించి చేసే గుస్సాడీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మహిళలు సైతం సాంప్రదాయ పద్ధతిలో చుట్టూ తిరుగుతూ దేవతలను కొలుస్తూ పాటలు పాడుతారు. దీపావళి వరకు ఆలయం వద్ద దండారీ ఉత్సహాలతో గుస్సాడీ వేడుకలు, ప్రత్యేక భజన కార్యక్రమాలు కొనసాగుతాయి.

ఆదివాసీల ప్రత్యేక నైవేద్యాలు..

పద్మల్‌పూరీకాకో అమ్మవారికి ఇష్టమైన పిండి పదార్థాలు ఆదివాసీలు ప్రత్యేక నైవేద్యాలు తయారు చేస్తారు. పాయసంతో రుబ్బిన పెసరు, మినుము, బబ్బెర గారెలు తయారు చేసి కాకోబాయికి నైవేద్యంగా ప్రత్యేక పూజలతో సమర్పిస్తారు. వీటిని గానుగతో తయారు చేసి నువ్వులు, పల్లినూనె వేసి గిరిజనులు ఆలయం వద్ద వంటకాలు చేయడం విశేషం. దీంతో పాటు దంచిన బియ్యంతో అరిసెలు తయారు చేస్తారు. మరికొందరు కుటుంబసమేతంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కోళ్లు, మేకలు కూడా బలిచ్చి విందు భోజనం చేస్తారు.


పిండి వంటలు తయారు చేస్తున్న ఆదివాసీ మహిళలు


ఆలయం వద్ద కొత్త కోడళ్ల పరిచయం (ఫైల్)

సర్కారు బడులకు విద్యావిషయ క్యాలెండర్



కోటపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇక సర్కారు బడులకు విద్యా విషయ క్యాలెండర్‌ను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. నెలల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై రూపకల్పన చేయడం ద్వారా పాఠశాలల్లో వివిధ అంశాలను అమలు చేసి విద్యార్థులకు ప్రయోజనం కల్పించనున్నారు. పాఠశాల విద్యా సంవత్సరం ప్రతి సంవత్సరం జూన్ నుంచి ఏప్రిల్ వరకు కొనసాగుతుంది. ఇందులో ప్రతి నెల నిర్వహించే వివిధ కార్యక్రమాలతో క్యాలెండర్‌ను రూపొందించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అకడమిక్ క్యాలెండర్‌ను ఉత్తర్వుల రూపంలో విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి (ఎస్ఈఆర్‌టీ) ఆధ్వర్యంలో ఈ సారి గోడ పత్రికలు రూపొందించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యా విషయక క్యాలెండర్లను జిల్లా పరిధిలోని పాఠశాలలు, మండల విద్యా వనరుల కేంద్రాలకు పంపిణీ చేయనున్నారు.

నెలల వారీగా చేపట్టే కార్యక్రమాలు

అకడమిక్ క్యాలెండర్‌లో నెలల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలను రూపొందించారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల పని వేళలు.

చేపట్టాల్సిన కార్యక్రమాల రూపకల్పన

ఏయే నెలల్లో పరీక్షలు నిర్వహించాలనే వివరాలను రూపొందించారు. అలాగే నెలల వారీగా పూర్తి చేయాల్సిన సిలబస్, పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు, నో బ్యాగ్‌డే తదితర కార్యక్రమాల పేజీలను రూపొందించారు. నెలల వారీగా వివిధ ప్రదర్శన పోటీలు, క్రీడా పోటీల నిర్వహణ, సెలవులు, ఇన్‌స్పైర్, హరితహారం, విజ్ఞాన మేళాల నిర్వహణ తదితర సమాచారం అంతా పొందుపరిచారు. జూన్ నెలలో 15 రోజులు, జులైలో 25, ఆగస్టులో 22, సెప్టెంబరులో 16, అక్టోబరులో 22, నవంబరులో 33, డిసెంబర్‌లో 24, జనవరిలో 20, ఫిబ్రవరిలో 23, మార్చిలో 22, ఏప్రిల్‌లో 18 పనిదినాలను ప్రకటించారు. ఏప్రిల్ 24, 2026 నుంచి జూన్ 11 వరకు సెలవులు ప్రకటిస్తూ క్యాలెండర్ విడుదల చేశారు. దీని ద్వారా పాఠశాలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మరింత పారదర్శకత పెరగనుంది.

అంతేకాకుండా వివిధ విద్యా విషయక కార్యక్రమాల అమలు ద్వారా విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

రక్తదానం చేసి ఆదుకోవాలి



రక్తదానం చేస్తున్న యువకులు

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ఆదుకోవాలని రెడ్‌క్రాస్ సభ్యులు అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్‌వర్మ ఆధ్వర్యంలో రక్తనిధి కేంద్రంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 20 మంది పాల్గొని రక్తదానం చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలు కాపాడిన వారమవుతామన్నారు. రక్తదాతలను ప్రోత్సహించడం ద్వారా మరికొందరు ముందుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి రెడ్‌క్రాస్ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, రక్తనిధి కేంద్రం ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రేమ్‌సాయి, సూపర్‌వైజర్ మాధవి, సిబ్బంది రజిత, శైలజ, వేణు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీదే విజయం


నెన్నెలలో కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి వివరిస్తున్న బీజేపీ నాయకులు

నెన్నెల, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మండలంలోని అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు మండల ఇన్‌చార్జి పట్టి వెంకటకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి ప్రధాని నరేంద్రమోది ప్రవేశ పెట్టిన పథకాలే తమ పార్టీని గెలిపిస్తాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్వాగతిస్తూ తమ పార్టీ ఎన్నికలకు సిద్ధమైందన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ, దుకాణాలకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు విరించారు. రాబోయే ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉదయశ్రీ, నాయకులు శైలేందర్‌సింగ్, నల్లా రాజేందర్, శ్రీనివాస్‌గౌడ్, దుర్గం శంకర్, కూనారపు రాజన్న, సతీష్, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

దుర్గమ్మ మండపం వద్ద నాగమ్మ దర్శనం

నస్పూర్, అక్టోంబరు 4 (ఆంధ్ర జ్యోతి) : నస్పూర్ హౌసింగ్ బోర్డు కాలనీ గణేష్ మండలి, దుర్గామాత మండపం వద్ద శనివారం మధ్యాహ్నం నాగు పాము కనిపించింది. దుర్గామాత శరన్నవరాత్రుల పూజలందుకుని శుక్రవారం దుర్గమ్మను నిమజ్జనం చేశారు. మండపం వద్ద శనివారం శుభ్రం చేస్తుండగా నాగు పాము కనిపించింది. నాగుపాము దు ర్గమ్మ ప్రతి రూపంగా దర్శనమిచ్చిం దని భక్తులు దండాలు పెట్టుకున్నారు. పాములు పట్టే వారిని పిలిపించి నాగు పామును పట్టి అడవి ప్రాంతంలో వదిలి పెట్టారు.


దుర్గామాత మండపం వద్ద నాగుపాము

క్షయ నిర్మూలనే ధ్యేయంగా పని చేయాలి


క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు అందజేస్తున్న వైద్యుడు కాంత్రికుమార్

దండేపల్లి అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడం కోసం కృషి చేస్తోందని జిల్లా క్షయ ప్రోగామ్ అఫీసర్ డాక్టర్ సుధాకర్‌నాయక్ అన్నారు. మండలంలోని తాళ్లపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శనివారం బ్రోస్ ఎన్‌జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ వారానికి మించి ఎవరైనా దగ్గు, జ్వరంతో బాధపడుతుంటే వెంటనే సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులందరూ తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తాళ్లపేట వైద్యాధికారి డాక్టర్ కాంత్రి కుమార్, ఏఎన్ఎం రాధిక, టీబీ సూపర్‌వైజర్ల సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖనిలో యువకులపై దాడి

కోల్‌సిటీ, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని అశోక్‌నగర్‌లో ఇద్దరు యువకులపై ముగ్గురు యువకులు దాడికి పాల్పడిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. అశోక్‌నగర్‌లోని ఒక రెడీమేడ్ షాపు వద్దకు తిలక్‌నగర్‌కు చెందిన అరవింద్ తనమిత్రులతో కలిసి వచ్చాడు. షాపు మూసి ఉండడంతో బోర్డుపై ఉన్న సెల్‌నెంబర్‌కు ఫోన్‌చేస్తుండగా అశోక్‌నగర్‌కు చెందిన కార్తీక్, గుండుంబ సందీప్‌తోపాటు మరో యువకుడు అరవింద్ స్నేహితులతో గొడవకు దిగి రాళ్లతో దాడి చేసుకున్నారు. దీంతో అరవింద్ కనుబొమ్మకు గాయం కాగా గోదావరిఖని ప్రభుత్వజనరల్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పని చేయని చేతి పంపులు

ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల అంబేద్కర్ కాలనీలో ఉన్న మూడు చేతి పంపులు పనిచేయకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు మోటార్లు చెడిపోవడంతో వాటిని ఇప్పటి వరకు ఎవరు పట్టించుకోకపోవడంతో నీటికి ఇబ్బంది ఎదురవుతోంది. మిషన్ భగీరథ నీటిని అధికారులు రెండు రోజులకు ఒక సారి రావడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ స్పందించడం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించిన పని చేయని రెండు మోటర్ బోర్, ఒక చేతి పంపులను బాగు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారి మురళిని సంప్రదించగా అంబేద్కర్ కాలనీలో చేతి పంపులు పని చేయలేదని తమ దృష్టికి రాలేదన్నారు. రెండు రోజుల్లో వాటిని బాగు చేసి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.


అంబేద్కర్ కాలనీలో మూలన పడ్డ చేతిపంపు

ఘనంగా దుర్గామాత నిమజ్జనం..


లక్షెట్టిపేటలో అమ్మవారి వేశధారణలో చిన్నారులు

లక్షెట్టిపేట, అక్టోబరు4 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి నిమజ్జన వేడుక శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో నిష్ఠతో రోజుకో అవతారంలో అమ్మవారి దర్శనం భక్తులకు అందించిన అనంతరం బాజ భజంత్రీలు కోలాటాలు ఆడుతూ పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహిస్తూ మహిళలు, చిన్నలు పెద్దలు నృత్యాలు చేస్తూ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు వేసిన వివిధ వేశధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అర్ధరాత్రి వరకు అమ్మవారి శోభాయాత్ర నిర్వహించిన అనంతరం సమీపం లోని గోదావరిలో అమ్మవారి నిమజ్జనం చేసారు. లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్ ఎలాంటి అవాంచనీయ సంఘటలు జరుగకుండా పోలీసుల సిబ్బందితో శోభాయాత్రలో బంతోబస్తు ఏర్పాటు చేసారు.

మందమర్రిరూరల్ : మందమర్రి మండలంతో పాటు రామకృష్ణపూర్‌లో శనివారం దుర్గామాత నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలందుకున్న దుర్గామాతకు పూజలు చేశారు. అమ్మవారి చీర, కళశంకు వేలం పాటలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, యువతులు నృత్యాలు చేస్తూ గోదావరి నదికి తరలించి నిమజ్జనం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


దుర్గామాత శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

టికెట్లు దక్కేదెవరికో..?

(5వ పేజీ తరువాయి)

10 స్థానాల్లో బీసీ మహిళలు పోటీపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి వరించనుండటంతో బీసీ జనరల్ స్థానాల్లోనూ మహిళలనే రంగంలోకి దింపాలనే ఆలోచనతో ముఖ్యనాయకులు ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పదవి కోసం జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజక వర్గాల పరిధిలో అధికార కాంగ్రెస్‌కు చెందిన బీసీ మహిళలు పోటీకి సిద్ధపడుతున్నారు. ఇందులో భాగంగా తమకే టికెట్ కేటాయించేలా నియోజకవర్గ ఎమ్మెల్యేలైన కొక్కిరాల ప్రేంసాగర్‌రావు (మంచిర్యాల), గడ్డం వివేకానంద (చెన్నూరు), గడ్డం వినోద్ (బెల్లంపల్లి)ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రజాధారణ ఉన్న నాయకులు జిల్లా పరిషత్ పీఠం కోసం దస్తీ వేసుకున్నట్లు తెలుస్తోంది. జడ్పీ పీఠాన్ని దక్కించుకోవడం ముగ్గురు ఎమ్మెల్యేలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. దీంతో జడ్పీటీసీ సభ్యుల ఎంపికలో ఆ చితూచి అడుగులు వేస్తున్నారు. మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఒకే పార్టీకి చెందిన వారైన ప్పటికీ వారి మధ్య సఖ్యత లేకపోవడంతో జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానం దక్కించుకోవడం ద్వారా తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించాలనే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. అందు కోసం ఎమ్మెల్యేలు ముగ్గురూ అధిష్ఠానం వద్ద ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంభీరావుపేట, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామ సమీపాన అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్టు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

కోళ్లమద్దికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్‌లో నింపుకుని అధిక ధరలకు విక్రయిస్తుండగా పట్టుకున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఇసుక ట్రాక్టర్‌ను సీజ్‌చేసి, అక్రమంగా ఇసుక తరలించిన వ్యక్తిని రిమాండ్‌ను తరలించినట్టు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.



నీటి సంఘాలకు మోక్షం

- సభ్యులకే చెరువులు, ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు
- సంఘాలకే నేరుగా నిధులు విడుదల
- జలాశయాలకు పూర్వవైభవం
- ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు



బెజ్జూరులోని గొల్లబాయి చెరువు(ఫైల్)

బెజ్జూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): సాగునీటి వినియోగదారుల సంఘాలు త్వరలో ఏర్పాటు కానున్నాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల నిర్వ హణ బాధ్య తను ప్రభుత్వం అప్పగించేందుకు సన్నా హాలు చేస్తోంది. స్థానిక సమరం పూర్త య్యాక సాగునీటి సంఘాలపై దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకొని కన్వీనర్లుగా నీటిపారుదల శాఖ అధికారులను నియమిస్తామని ఇటీవల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలి పారు. వాటి కింద లస్కర్లు పని చేస్తారని తెలిపారు. జిల్లా లో 100ఎకరాలకు పైగా ఉన్న చెరువులు 147, 100ఎకరాల లోపు 416చెరువులు ఉన్నాయి.

● ఉమ్మడి రాష్ట్రంలో..

నీటి వనరుల నిర్వహణలో వారిని భాగస్వాము లను చేయాలన్న ఉద్దేశంతో ఉమ్మడి రాష్ట్రంలో 1997లో తొలిసారి సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేశారు. నీటిపా రుదల శాఖ అధీనంలోని చెరువులు, ప్రాజెక్టులకు సంఘాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. నీటా వనరులను స్థానిక రైతులే నిర్వహించు కునే లక్ష్యంతో అప్పట్లో ప్రభుత్వం తీసు కొచ్చింది. జలాశయాల పరిధిలో సాగు నీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రి బ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలు ఏర్పాటు చేసింది. ఆయకట్టు రైతులు సంఘాలకు సభ్యులు అందులో నుంచి అధ్యక్షులను ఎన్నుకొని కన్వీనర్‌లుగా అధికారులు ఉండి సంఘాలు ఏర్పా టు చేశారు. సంఘాలకు నేరుగా ని ధులు విడుదల చేయడంతో కాలు వలకు అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులు చూసేవి. సంఘా లకు మూడేళ్ల కాలపరిమితి విధిం చారు. ఆలస్యంగా రెండోసారి 2004లో ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత 2010లో ఎన్నికలు జరగాల్సి ఉండగా, అప్పట్లో తెలం గాణ రాష్ట్రం కోసం ఉద్యమం జరుగు తుండడంతో పాత సంఘా లనే కొనసాగించారు. తెలం గాణ ఏర్పాటయ్యాక అప్పటి టీఆర్‌ఎస్ ప్రభుత్వం సాగునీటి సంఘాలను పట్టించుకోకపోవడం మూలంగా ఎన్నికలు జరగలేదు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం వీటి ఏర్పా టుపై మళ్లీ దృష్టి సారించేందుకు చర్యలు తీసుకుంటోంది.

● కోల్పోయిన ఉనికి..

ప్రభుత్వం పట్టించుకున్నంత కాలం చురుగ్గా పని చేసిన సాగునీటి సంఘాలు తర్వాత ఉనికి కోల్పోయాయి. పంట కాల్వల మరమ్మత్తులు, నీటిపారుదల రైతులకు సమస్యగా మారింది. ప్రభుత్వ నిధులతో నిర్వహించే పనుల్లో రైతుల భాగస్వామ్యం, పర్యవేక్షణ లేకపోవడంతో అధికారులు తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘాల ఏర్పాటు ఉపయోగంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేసిన సాగునీటి సంఘాలు ఉన్నప్పుడు కాలువలు, చెరువు కట్టలు, తూముల సమస్యలు, మరమ్మతులు సంఘం సభ్యులే చేసేవారు. భారీ వర్షాలు కురిసినప్పుడు జలవనరులకు నష్టం కలగకుండా సంఘాలు బాధ్యతగా పని చేశాయి. పంట కాలు వలకు క్రమపద్ధతిలో సాగు నీరందించేవారు. దీంతో చెరువులు, ప్రాజెక్టుల ఆయకట్టు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేది.

మౌలిక వసతుల కల్పనంలో విఫలం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడంతో ప్రభుత్వం విఫలమైనట్టు బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని లైన్‌గూడ ప్రాంతాన్ని శనివారం ఆయన పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను ఏ మాత్రం అభివృద్ధి చేయడం లేదన్నారు. ములుగు నియోజకవర్గంలో కోట్ల రూపాయిలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మంత్రి సీతక్క ఈ ప్రాంతంపై ఎందుకు వివక్షత చూపుతోందని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఉన్న ఎమ్మె ల్యే ఎందుకు పట్టించుకోవటం లేదన్నారు. త్వరలోనే నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గిరిజన సంప్రదాయమైన నృత్యాన్ని గిరిజనులతో కలిసి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొంగ సత్యనారా యణ, తన్నీరు పోశం, వాసు, యూత్ అధ్యక్షులు కాశిపాక రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం కాగజ్‌నగర్‌లోని నివాసం ఉంటున్న మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

కుమరం భీం వర్ధంతి పోస్టర్లు విడుదల

లింగాపూర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం ఆదివాసీ మండల నాయకులు కుమరం భీం వర్ధంతి పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు. కెరమెరి మండలం జోడేఘాట్‌లో మంగళవారం నిర్వహించే కుమ రం భీం వర్ధంతి కార్యక్రమానికి మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సాగర్, మోతిరాం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

7న విద్యా సంస్థలకు సెలవు

ఆసిఫాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థలకు మంగళవారం ప్రకటించామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘా ట్‌లో కుమరం భీం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 7న ప్రకటించిన సెలవుకు బదులుగా నవంబరు 8న రెండో శనివారం పని దినంగా కొనసాగుతుందని తెలిపారు.

'ప్రజావాణి' రద్దు

ఆసిఫాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే శనివాంం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి నిర్వహించే సమాచారాన్ని తెలియజేస్తామని పేర్కొన్నా రు. అర్జీదారులు గమనించి సహకరించాలని కోరారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

బాలయోగికి ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న బౌద్ధ మహాసభ నాయకులు

వాంకిడి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శనివారం లోక్‌సభ స్పీకర్ బాలయోగి వర్ధంతిని పురస్కరించుకుని పలువురు బౌద్ధ మహాసభ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో 1998 నుంచి 2002 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించిన మొదటి దళిత నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మౌల్కర్, మండలాధ్యక్షుడు దుర్గాజీ, నాయకుల విజయ్, జయరాం, శ్యాంరావు, రాజేశ్వర్, మనోజ్, వినేష్, శ్యాంరావు, దీపక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జై భీం యూత్ గ్రామ కమిటీ

చింతలమానేపల్లి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): చింతమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో జైభీమ్ యూత్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాగర్, ఉపాధ్యక్షుడిగా ప్రేంకుమార్, ప్రధాన కార్యదర్శిగా నవీన్, కోశాధికారిగా అనీల్, సలహాదారుడికి విజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా శేఖర్‌తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంతోష్, ఆనంద్‌రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీలు అందజేత



యువజన సంఘం నాయకులు అందజేసిన బెంచీలు

కెరమెరి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోయగాం ఎంపీపీఎస్ పాఠశాలకు గోయగాం యువజన సంఘం ఆధ్వర్యంలో 30 టేబుల్, బెంచీలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ యువజన సంఘం నాయకులు ముందుకు వచ్చి విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు, టేబుళ్ల అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. అనంతరం ఇటీవల ఉత్తమ ఎంఈవోగా అవార్డు పొందిన ఆడె ప్రకాష్‌ను సన్మానించారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, మహేశ్వర్, రవితేజ, గ్రామస్థులు సురేష్, సునీల్, శంకర్, బాపూజీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పలు చోట్ల వర్షం



చింతలమానేపల్లిలో ఉప్పొంగి ప్రవహిస్తున్న దిందా వాగు

ఆసిఫాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా లోని ఆయా మండలాల్లో శనివారం వర్షం కురి సింది. కొన్ని మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. మరికొన్ని మండలాల్లో భారీ వర్షం కురిసింది. కాగజ్‌నగర్ మండ లంలో అత్యధికంగా 44.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. పెంచికలపేట్‌లో 40.0 రెబ్బెనలో 27.0, దహెగాంలో 21.8, ఆసిఫా బాద్‌లో 8.3, తిర్యాణిలో 7.8, కెరమెరిలో 7.5, జైనూ రులో 4.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.



సిర్పూర్(టి)లో బుదరమయుంగా మారిన వారసంత

కాగజ్‌నగర్ టౌన్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శని వారం సాయంత్రం వర్షం కురి సింది. గంట పాటు కురిసిన వ ర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు వచ్చింది. ఆయా వార్డుల్లో అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కేతిని-దిందా వాగు ఉప్పొంగి ప్రవ హిం చడంతో రాక పోకలు నిలిచి పోయాయి. అయితే భారీ వర్షం కార ణంగా పంటలు తీవ్ర దెబ్బతినే అవకాశం ఉందని, తెగుళ్ల వ్యాప్తి చెంది దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు తెలిపారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా వర్షం కురిసింది. దీంతో మండలంలోని వాగులు పొంగి పొర్లాయి. పత్తి రైతులు వర్షాలు నష్టాలు కలు గజేసే అస్కారం ఉందని ఆందోళన చెందుతున్నారు. పగిలిన పత్తి తడిసి ముద్ద అయి కొంత రావాలి పోయే ప్రమాదం ఉందని రైతులు తెలిపారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలో శని వారం సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంకురిసింది. మండల కేంద్రంలో వార సంత కావడంతో భారీ వర్షానికి ప్రజలు, వ్యాపారులు అవ స్థలు పడ్డారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సంతకు వచ్చి వారం రోజులకు సరిపడా నిత్యావసర వస్తు వులు, ఇతర సరుకులు కొనుగోలు చేసుకుని వెళ్తుం టారు. సాయంత్రం ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం పడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

జోడేఘాట్‌లో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

కెరమెరి, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): జోడేఘాట్‌లో మంగళవారం నిర్వహించే కుమరం భీం వర్ధంతి సందర్భంగా భద్రత ఏర్పాట్లు పటిష్ఠంగా చేపడుతామని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. భద్రత కార్యక్రమాలను ఏఎస్పీ చిత్తరంజన్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీం వర్ధంతి కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో హాజరవుతారని చెప్పారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల ఆదివా సీలు తరలి రానున్నందు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్ర మంలో ప్రముఖులు పాల్గొంటారని అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సంతోష్‌కుమార్, ఎస్సైలు సత్యనారాయణ, మధుకర్ ఉన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న ఏఎస్పీ చిత్తరంజన్

ఎన్నికల కేంద్రం పరిశీలన

కాగజ్‌నగర్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని శనివారం సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేశారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా సూచించారు. కార్యక్రమంలో జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనా రాయణ, డీఎస్పీ వహిదోద్దీన్, తహసీల్దార్ మధూకర్ పాల్గొన్నారు.

దుర్గామాతకు శోభాయాత్ర

బెజ్జూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో శనివారం దుర్గామాత నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు. భాజాభజంత్రీల మధ్య ఆనందోత్సవాలతో సమీప వాగుల్లో నిమజ్జనం చేశారు.

రైతులకు యూరియా వెతలు

బెజ్జూరు, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా వెతలు తప్పడం లేదు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రెండు లారీల యూరియా రావడంతో రైతుల క్యూలైన్‌లలో నిలుచున్నారు. వ్యవసాయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. రోజుల తరబడి యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ్డప్పటికీ కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తుండడంతో ఇది సరిపోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు సమయం పూర్తి కావస్తున్నా యూరి యా లభించక చేతికొచ్చే పంట నష్ట పోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.



యూరియా కోసం బారులు తీరిన రైతులు

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 4 (ఆంధ్ర జ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మిం చిన జైన్ సమాజ్ ఆలయ గుడి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జైన్ సమాజ్ వాసుపూజ్య స్వామిని దర్శించుకున్నారు. అనంతరం జైన్ సమాజ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు సాయినాథ్, సంఘమిత్ర, ఆలయ కమిటీ సభ్యులు వినోద్ తాటియా, ప్రవీణ్ లోదా, సురేష్ లోదా, నరేంద్ర లోదా, దిలీప్ తాటియా, నితిన్ తాటియా, అరవింద్ లోదా తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

దేవి శోభాయాత్రలో రభస

- భక్తులు, పోలీసులకు మధ్య వాగ్వాదం
- ఏఎస్పీ చొరవతో సద్దుమణిగిన వివాదం



రోడ్డుపై బైఠాయించిన భక్తులు, నిర్వాహకులు

ఆసిఫాబాద్, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేం ద్రంలో దేవి నవరాత్రులు పూర్తి చేసుకుని శుక్రవారం రాత్రి నిర్వహించిన శోభా యాత్రలో గందరగోళ పరిస్థితు లు నెలకొన్నాయి. జిల్లాకేంద్రం లో తొమ్మిది రోజుల పాటు కొనసాగిన నవరాత్రులు ము గింపు ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమ శోభాయాత్ర ప్రారం భమైంది. కాగా డీజేలకు అనుమతి లేదని పోలీసులు శోభాయాత్ర నిర్వహిస్తున్న వారి వద్దకు వెళ్లి వాహనా లను అడ్డుకున్నారు. నిర్వాహ కులు పోలీసులను అనుమతి ఇవ్వాలని పండుగ సమయంలో మాత్రమే నిర్వహి స్తామని కోరారు. పోలీసులు జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని, దీంతో పాటు ఎన్నికల కోడ్ కూడా ఉందని చెబుతూ భక్తులు విన్నపాలు అంగీ కరించ లేదు. ఓ ఎస్సై స్థాయి అధికారి బ్రాహ్మణవాడ శోభాయాత్ర నిర్వాహకులను దూషించారని ఆరోపిస్తూ నిర్వాహకులు పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఐ బాలాజీ వరప్రసాద్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రయత్నం చేసినప్పటికీ భక్తులు వెనక్కి తగ్గలేదు. దీంతో శోభాయాత్ర మూడు గంటల పాటు నిలిచి పోయింది. వషయం తెలుసుకున్న ఏఎస్పీ చిత్తరంజన్ అక్కడికి చేరుకోవడంతో పాటు భక్తులను, ప్రజలకు నచ్చచెప్పి అక్కడ జామ్ అయిన శోభాయాత్ర వాహ నాలను కదిలించే ప్రయత్నం చేశారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

బాధ్యతలు స్వీకరణ

ఆసిఫాబాద్, అక్టోబరు 4 (ఆంధ్ర జ్యోతి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యా లయంలో 108, 102 వాహనాల జిల్లా అధికారిగా మెరుగు నరేష్‌యాదవ్ శని వారం బాధ్యతలు స్వీకరించారు. నరేష్ యాదవ్ భూపాలపల్లి జిల్లా నుంచి బది లీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిం చిన సతీష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. అనతరం డీఎంహెచ్ వోను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

రెబ్బెన, అక్టోబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎరువుల దుకా ణాలను శనివారం డీఏవో వెంకట్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డు లను పరిశీలించారు. స్టాక్ వివరాలు నోటీసు బోర్డుపై పెట్టాలని సూచించారు. ఆయన వెంట ఏవో దిలీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.